

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 243 పేజీలు - 08 వెల - 05/- శనివారం 29-08-2026


గాజులపల్లెలో పల్లె వెలుగు కథనానికి స్పందన



# నియోజకవర్గాల అభివృద్ధికి విజన్ ప్లాన్

ప్రజాప్రతినిధులు నిరంతరం సమీక్షలు జరుపుతూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆదేశం



- ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్, ప్రజా భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు
- టెక్నాలజీని వాడుకుంటూ వినూత్నంగా ఆలోచించాలని సూచన
- రాష్ట్ర విజన్ ప్లాన్ యూనిట్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని వెల్లడి

*ప్రజాప్రతినిధులు, అధికారులు కీలక పాత్ర పోషించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే అద్భుత ఫలితాలు సాధించగలమని ఆయన దిశానిర్దేశం చేశారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో పాటు యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.*

నియోజకవర్గాల వారీగా నిర్దిష్ట విజన్ ప్లాన్‌ను రూపొందించుకుని అమలు చేయడం దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా జరుగుతోందని, ఈ వినూత్న కార్యక్రమానికి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని ముఖ్యమంత్రి తెలిపారు. కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లకు అనుగుణంగా ప్రతి రంగంలో వృద్ధి సాధించేలా పనిచేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే సమీక్షలు మొక్కుబడిగా కాకుండా, ప్రజలకు పూర్తిగా జవాబుదారీగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని స్థాయిల్లోనూ పొలిటికల్ గవర్నెన్స్ సమర్ధవంతంగా అమలైనప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేసినప్పుడు అద్భుత ఫలితాలు వస్తాయని, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి లభించిన ప్రజా స్పందనే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. ఈ విజన్ ప్లాన్ అమలులో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్లు, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడం, పేదరిక రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్' పనితీరుకు ప్రామాణికంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళిక అమలులో

మిగతా 2లో



# వివాదం వేళ..

## సీఎంకు రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ

- ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుందంటూ వ్యాఖ్యలు
- టీపీసీసీ నోటీసుల నేపథ్యంలో ఆసక్తికర చర్చ

హైదరాబాద్ :-రక్షా బంధన్ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. అనంతరం తన నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. "సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది.

మిగతాది 2లో

## పదోసారి సవాల్..

# చర్చకు సిద్ధం: లోకేశ్

- ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో లోకేశ్
- ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్ అని విమర్శ
- సార్వత్రిక ఎన్నికల కన్నా 2 శాతం ఎక్కువ ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమా
- జగన్ తప్పుడు పనుల వల్లే వైసీపీ నేతలు జైళ్లకు వెళుతున్నారని ఆరోపణ
- మరో మూడుసార్లు గెలిస్తేనే రాష్ట్రం గాడిన పడుతుందని వ్యాఖ్య




"జగన్.. నీకు పదోసారి సవాల్ విసురుతున్నా. డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్. పులివెందులకు రమ్మన్నా వస్తా, తాడేపల్లిలోని నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం,

# గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ

2047 నాటికి 50 శాతం పచ్చదనం లక్ష్యంగా ప్రభుత్వం

- మంగళగిరిలోని అరణ్యభవన్ లో బాధ్యతలు స్వీకరించిన నాగబాబు
- కేబినెట్ హోదాతో గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవి
- బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాగబాబు అర్ధాంగి పద్మజ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రముఖ నటుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు బాధ్యతలను స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తన భార్య పద్మజతో కలిసి పాల్గొన్న ఆయన... వేదపండితుల మంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజల నడుమ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. రాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

మిగతాది 2లో

# తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం..

## మంత్రుల సీట్లలోకి సీఎం!

- అసెంబ్లీలో దీర్ఘకాల సంప్రదాయాన్ని పక్కనపెట్టిన సీఎం విజయ్
- తన కుర్చీ నుంచి లేచి మంత్రుల మధ్య కూర్చుని ఆశ్చర్యపరిచిన వైనం
- ఒక ముఖ్యమంత్రి ఇలా చేయడం ఇదే తొలిసారి అని చెబుతున్న సభా వర్గాలు

మిగతాది 2లో



## డ్రగ్స్ కేసులు 46 శాతం

# పెరుగుదల!

- తెలంగాణలో మూడేళ్లలో 7.15 శాతం పెరిగిన మొత్తం నేరాలు
- నార్కోటిక్స్ కేసులు 46 శాతం పెరగడంపై ఆందోళన
- సైబర్ క్రైమ్, ఆర్థిక నేరాల్లో కనిపించిన తగ్గుదల
- తీవ్రమైన నేరాలు తగ్గినా, సాధారణ నేరాలు పెరిగాయన్న గణాంకాలు



తెలంగాణలో గత మూడేళ్లతో పోలిస్తే మొత్తం నేరాల సంఖ్య 7.15 శాతం మేర పెరిగింది. ముఖ్యంగా మాదకద్రవ్యాలు (నార్కోటిక్స్) సంబంధిత కేసులు 46.10 శాతం పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. డీజీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశంలో ఈ గణాంకాలను వెల్లడించారు. పోలీసు శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, 2023-24లో 2,65,377గా నమోదైన మొత్తం కేసుల సంఖ్య, 2025-26 నాటికి 2,84,363కు చేరింది. ఇదే సమయంలో నార్కోటిక్స్ కేసులు 2,026 నుంచి 2,960కు పెరిగాయి.

మిగతాది 2లో

# అంబటి రాంబాబుకు అస్వస్థత.. స్టెంట్ వేసిన వైద్యులు

- అస్వస్థతకు గురైన మాజీ మంత్రి అంబటి రాంబాబు
- హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో ప్రత్యేక చికిత్స
- వైద్య పరీక్షల అనంతరం స్టెంట్ అమర్చిన డాక్టర్లు
- ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి



వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను హుటాహుటిన హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, స్టెంట్ అమర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం అంబటి రాంబాబు అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స

మిగతాది 2లో

## తండ్రి పేరు సవరణకు..మంత్రి పొన్నం ప్రభాకర్‌కు

# 'సర్' నోటీసులు

- తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు జారీ
- ఓటర్ల జాబితాలో తండ్రి పేరు తప్పుగా ఉండటమే కారణం
- సర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల అందజేత
- పేరు సవరణ కోసం పత్రాలు సమర్పించిన మంత్రి




తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎన్నికల అధికారులు నోటీసులు జారీ చేశారు.

# తెలంగాణలో 15,982 అంగన్‌వాడీ పోస్టుల భర్తీ!

- సెప్టెంబర్ నాటికి నియామకాలు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం
- ఇంటర్ పాసైన వారు అర్హులు, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక
- ఎంపికలో ఇంటర్ మార్కులకు 70 శాతం వెయిటేజీ



# నియోజకవర్గాల అభివృద్ధికి విజన్ ప్లాన్

ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేసినప్పుడు అద్భుత ఫలితాలు వస్తాయని, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి లభించిన ప్రజా స్పందనే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. ఈ విజన్ ప్లాన్ అమలులో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్లు, స్వర్ణ కార్యాలయాల సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని సీఎం పేర్కొన్నారు. సంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'డేటా లేక్' లోని సమాచారాన్ని విశ్లేషించుకోవాలని, టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు ఇప్పటికే 1.50 కోట్ల ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేశారని తెలిపారు.


ప్రభుత్వ లక్ష్యం కేవలం నగదు బదిలీ కాదని, లబ్ధిదారులను ఆర్థికంగా నిలబెట్టి వారిలో సాధికారత తీసుకురావడమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ౹౼4 ప్రాజెక్టు ద్వారా పేదలకు అవసరమైన చేయూత అందిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామనే భరోసా కల్పించాలన్నారు. జిల్లాలకు, నియోజకవర్గాలకు వస్తున్న పరిశ్రమలు క్షేత్రస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించేలా (గ్రౌండింగ్) ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారకుండా ఉండేందుకే 'తల్లికి వందనం', 'సంజీవని' వంటి పథకాలు తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు.

మెగా డీఎస్సీ ప్రక్రియకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు జరిగినా, పారదర్శకంగా పూర్తి చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేశామని, దీనిపై విమర్శలు వస్తే టీచర్లే స్వయంగా ఉద్యమించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలను మెప్పించగలిగితే వారి నుంచి సహకారం కూడా అదే స్థాయిలో ఉంటుందని సీఎం ఉద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏపీఎస్‌డీపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 15,982 అంగన్‌వాడీ పోస్టుల భర్తీ

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ నియామకాలు జిల్లా స్థాయిలో జరగనున్నాయి. మొత్తం ఖాళీలలో జోన్-1 పరిధిలో 1,853 టీచర్ పోస్టులు, 7,737 ఆయా పోస్టులు ఉన్నాయి. జోన్-2 పరిధిలో 1,247 టీచర్ పోస్టులు, 5,145 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ (ఇంటర్) ఉత్తీర్ణులై ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంటర్వ్యూ ద్వారా జరగనుంది.




ఎంపికలో భాగంగా అభ్యర్థుల ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కులకు 70 శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఇంటర్వ్యూకు 10 శాతం మార్కులు కేటాయించారు. అలాగే, ప్రత్యేక కేటగిరీల కింద వితంతువులకు 5 శాతం, అనాథలకు 10 శాతం, దివ్యాంగులకు 5 శాతం చొప్పున వెయిటేజీ కల్పించనున్నారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసి, సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిర్ణయంతో వేలాది మంది నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# పదోసారి సవాల్.. చర్చకు సిద్ధం: లోకేశ్

నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని నువ్వు నాకు నీతులు చెబుతావా?" అంటూ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. జగన్ లాంటి చేతకాని నాయకుడిని తాను ఎన్నడూ చూడలేదని, ఆయనకు నిజం చెబితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం ఉందని ఎద్దేవా చేశారు.

### డీఎస్సీ, వెలిగొండపై ఘాటు విమర్శలు

గత ప్రభుత్వంలో డీఎస్సీపై 150 కేసులు వేయించినా, తాము విజయవంతంగా పూర్తిచేసి ఉద్యోగాలు ఇచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. "అది మా చిత్తశుద్ధి. మీరు నిర్వహించిన గ్రూప్-1 అవకతవకలపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానమే చెప్పింది. ఈ ఏడాది మాత్రమే కాదు, రాబోయే మూడేళ్లు కూడా డీఎస్సీ నిర్వహిస్తాం. జగన్ వాళ్ల తాత వచ్చినా మమ్మల్ని అడ్డుకోలేరు" అని స్పష్టం చేశారు.

వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది చంద్రబాబేనని, త్వరలో పూర్తి చేసి ప్రారంభించేది కూడా చంద్రబాబేనని అన్నారు. పనులు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని, ఇప్పుడు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పనులు పూర్తి చేస్తుంటే క్రెడిట్ చోరీ అంటున్నారని మండిపడ్డారు.

### స్థానిక ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యం

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "అందరం కలిసికట్టుగా పనిచేస్తే సార్వత్రిక ఎన్నికల కంటే 2 శాతం అదనపు ఓట్లతో ఘన విజయం సాధిస్తాం. కార్యకర్తలు నా చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరగండి. పదవులు ఇచ్చే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు.

మై టీడీపీ యాప్ ద్వారా 4 లక్షల మంది నాయకులను పర్యవేక్షిస్తున్నామని, పార్టీ కార్యక్రమాలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఒంగోలు పోతురాజు కాల్వ, నల్లకాలువల అభివృద్ధికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలకు దూరం అవుతామని హితవు పలికారు.

### మరో మూడుసార్లు గెలవాలి

రాష్ట్రాన్ని పూర్తిగా గాడిలో పెట్టాలంటే కనీసం మరో మూడుసార్లు వరుసగా టీడీపీ కూటమి గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. "గత ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో కలిసి 94 శాతం సీట్లు గెలిచాం. మన ఐక్యత ఇలాగే కొనసాగాలి. సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకుంటే రాష్ట్రమే నష్టపోతుంది" అని అన్నారు.

తనపై గత ప్రభుత్వం 23 తప్పుడు కేసులు పెట్టిందని, వాటిలో అటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ కేసులు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. తాను జగన్‌లా కంచుకోటలో పోటీ చేయలేదని, 40 ఏళ్లలో గెలవని మంగళగిరిలో 91 వేల మెజారిటీతో గెలవడం తన సత్తా అని అన్నారు.


### జగన్ తప్పులకు వైసీపీ నేతల బలి

జగన్ చేసిన తప్పుడు పనుల వల్లే కొందరు వైసీపీ నాయకులు ఈరోజు జైళ్లకు వెళుతున్నారని, ఇప్పుడు వారంతా కులం కార్డు వాడుతున్నారని లోకేశ్ ఆరోపించారు. బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 17 వేల మందికి పదవులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అమర్‌నాథ్ గౌడ్, నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య హత్యలను ప్రస్తావిస్తూ వైసీపీ పాలనలో అరాచకాలు పెరిగాయన్నారు. మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావుల ఉదంతాలను ఉటంకిస్తూ.. వారు చేసిన తప్పుల వల్లే చట్టపరమైన చిక్కుల్లో పడ్డారని, దీనికి ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రం ప్రస్తుతం కఠిన పరిస్థితుల్లో ఉందని, రూపాయి ఆదాయంలో 94 పైసలు జీతాలకే పోతోందని, అయినా చంద్రబాబు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని లోకేశ్ తెలిపారు.

# తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం..
# మంత్రుల సీట్లలోకి సీఎం విజయ్!

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ రాష్ట్ర అసెంబ్లీలో ఓ కొత్త సంప్రదాయానికి తెరలేపారు. శాసనసభలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పద్ధతికి భిన్నంగా, తన కోసం కేటాయించిన ప్రత్యేక కుర్చీని వీడి, మంత్రుల కోసం ఉన్న వరుసలో వారి పక్కనే కూర్చుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ఘటన సభలో ఆసక్తికర చర్చకు దారితీసింది.



సాధారణంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రికి స్పీకర్ కుర్చీకి దగ్గరగా, ప్రత్యేకమైన, విశాలమైన కుర్చీని కేటాయిస్తారు. మంత్రులు వారి సీనియారిటీ ప్రకారం సీఎం పక్కన మొదటి వరుసలో కూర్చుంటారు. వారికి ఎదురుగా ప్రతిపక్ష నేత, ఇతర శాసనసభాపక్ష నేతలు ఆసీనులవుతారు. ఇది ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం.

అయితే, నిన్న మధ్యాహ్నం జరిగిన సమావేశంలో సీఎం విజయ్ అనూహ్యంగా తన కుర్చీ నుంచి లేచి, సభా నాయకుడైన మంత్రి కేఏ సెంగొట్టయాన్, మరో మంత్రి ఆదవ్ అర్జున మధ్యలో కూర్చున్నారు. సాధారణంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కొద్దిసేపు తమ సహచరులతో మాట్లాడేందుకు స్థానాలు మారడం సహజమే. కానీ, ఒక ముఖ్యమంత్రి తన అధికారిక కుర్చీని వీడి మంత్రుల సీట్లో కూర్చోవడం ఇదే మొదటిసారని, గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇలా చేయలేదని సభా వర్గాలు చెబుతున్నాయి.

అధికారుల హాజరుపై ప్రతిపక్ష నేత డిమాండ్

ఇదిలా ఉంటే.. అంతకుముందు సభలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమైన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల కార్యదర్శులు సభలో తప్పనిసరిగా ఉండేలా చూడాలని ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ స్పీకర్‌ను కోరారు. "గత డీఎంకే ప్రభుత్వ హయాంలో కరూర్ ఘటనపై చర్చ జరిగినప్పుడు అప్పటి సీఎం (ఎంకే స్టాలిన్), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు సభలోనే ఉన్నారు. కానీ ఇప్పుడు సీఎం, కార్యదర్శులు ఎవరూ సభలో లేరు" అని ఆయన ప్రస్తావించారు.

దీనిపై మంత్రి ఆదవ్ అర్జున స్పందిస్తూ, కార్యదర్శులు పక్కనే ఉన్న 'వార్ రూమ్' నుంచి సభ్యుల ప్రసంగాలను నోట్ చేసుకుంటున్నారని తెలిపారు. అయితే, ఉదయనిధి వాదనతో స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ఏకీభవించారు. ఇకపై కీలక చర్చల సమయంలో సీనియర్ అధికారులు సభలో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, సీఎం విజయ్ ఉదయం కొన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని, ఆ తర్వాతే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని తెలిసింది.

## వివాదం వేళ..సీఎంకు
# రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నా" అని తెలిపారు. ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్టు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రిపై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

# డ్రగ్స్ కేసులు 46 శాతం పెరుగుదల

(మొదటి పేజీ తరువాయి)

ఇదే సమయంలో నార్కోటిక్స్ కేసులు 2,026 నుంచి 2,960కు పెరిగాయి. ఇక వ్యవస్థీకృత నేరాలు (ఆర్గనైజ్డ్ క్రైమ్) ఏకంగా 1,704 శాతం పెరుగుదలతో 25 నుంచి 451కి చేరడం గమనార్హం. కాగా, కొన్ని విభాగాల్లో నేరాలు గణనీయంగా తగ్గముఖం పట్టాయి. సైబర్ నేరాలు 13.29 శాతం, ఆర్థిక నేరాలు 13.28 శాతం తగ్గాయి. అలాగే హత్యలు, దోపిడీల వంటి తీవ్రమైన నేరాలు కూడా 10.33 శాతం మేర తగ్గాయి. ముఖ్యంగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదు 26.23 శాతం తగ్గడం ఊరటనిచ్చే అంశం. మరోవైపు, చిన్నపాటి నేరాలు 7.28 శాతం పెరిగాయి. కొన్ని జిల్లాల్లో ఈ పెరుగుదల అధికంగా ఉంది. నార్కోటిక్స్ కేసుల పెరుగుదల పోలీసు శాఖకు పెద్ద సవాలుగా మారిందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ప్రతి నేరం వెనుక ఉన్న కారణాలను లోతుగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సీసీటీఎన్ఎస్) డేటా అప్‌డేట్ రేటు 96 శాతానికి చేరడంపై ఆయన సిబ్బందిని అభినందించారు. క్షేత్రస్థాయిలో పోలీసుల పనితీరులో వృత్తిపరమైన ప్రమాణాలు పాటించాలని, నేరాల కట్టడికి పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.

## తండ్రి పేరు సవరణకు.. మంత్రి పొన్నం
# ప్రభాకర్‌కు 'సర్' నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) స్వయంగా మంత్రిని కలిసి ఈ నోటీసును అందజేశారు. ఓటర్ల జాబితాలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి సత్తయ్య గౌడ్ పేరు తప్పుగా నమోదైంది. ఈ విషయాన్ని గుర్తించిన బీఎల్ఓ, నిబంధనల ప్రకారం సవరణ నిమిత్తం మంత్రికి నోటీసు జారీ చేశారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా ఇది సాధారణంగా జరిగే ప్రక్రియే. ఈ నోటీసులపై మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించారు. తన తండ్రి పేరును సరిచేయడానికి అవసరమైన ధ్రువపత్రాలను ఆయన బీఎల్ఓకు సమర్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులను సరిదిద్దేందుకే 'సర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలను సరిచూస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రికి కూడా నోటీసు అందినట్లు స్పష్టమవుతోంది.ం

# అంబటి రాంబాబుకు అస్వస్థత.. స్టెంట్ వేసిన వైద్యులు

(మొదటి పేజీ తరువాయి)

కోసం వెంటనే హైదరాబాద్‌కు తరలించారు. అక్కడి అపోలో ఆసుపత్రిలో చేరిన వెంటనే వైద్య బృందం ఆయనకు పలు వైద్య పరీక్షలు నిర్వహించింది. యాంజియోగ్రామ్ చేసి, ఆయనకు స్టెంట్ వేయాలని నిర్ణయించారు. ఆ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం అంబటి రాంబాబు వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో ఉన్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రమాదం ఏమీ లేదని డాక్టర్లు వెల్లడించారు. ఈ వార్త తెలియగానే వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# గ్రీన్ కమిటీ చైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తన భార్య పద్మజతో కలిసి పాల్గొన్న ఆయన... వేదపండితుల మంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజల నడుమ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. రాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న 'ఏపీ గ్రీన్' ప్రాజెక్టును ముందుకు నడిపేందుకు నాగబాబుకు ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, పచ్చదనం శాతాన్ని ఏకంగా 50 శాతానికి పెంచాలనే భారీ లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను వేగవంతం చేసేందుకు గాను నాగబాబుకు కేబినెట్ హోదా హోదాతో కూడిన బాధ్యతలను అప్పగించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగబాబును పలువురు ఐఏఎస్ అధికారులు, అటవీ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పీసీసీఎఫ్ చలపతిరావు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజలతో పాటు ఇతర ప్రభుత్వ సలహాదారులు, ప్రముఖులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది: కవిత

(మొదటి పేజీ తరువాయి)

కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రామా నడిపిందని కవిత ఆరోపించారు. దాదాపు 120 మంది కార్మికులను మెడికల్ బోర్డు ముందుకు రప్పించి, అందులో కేవలం 12 మందిని మాత్రమే 'అన్‌ఫిట్' అని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దారుణమైన వైఖరికి, అన్యాయానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అనారోగ్యంతో సతమతమవుతున్న కార్మిక కుటుంబాలకు ఊరటనిచ్చే ఉద్దేశం గానీ, వారికి భరోసానిచ్చే చిత్తశుద్ధి గానీ ఈ ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని అన్నారు. మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ అర్హులైన కార్మికుడిని తక్షణమే అన్‌ఫిట్‌గా గుర్తించాలని, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని స్పష్టం చేశారు. కంటితుడుపు చర్యలతో కార్మికుల చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తే రాబోయే రోజుల్లో సింగరేణి బొగ్గు గని క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# మహానంది మండలంలో రాఖీ పౌర్ణమి వేడుకలు





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయతకు అద్దం పట్టే రాఖి పండుగ సందర్భంగా అన్నలు తమ్ముళ్లకు అక్కలు చెల్లెళ్లు చేతులకు రక్షాబంధనాలను కట్టి స్వీట్లు తినిపించారు. మంగళ హారతులు పట్టి చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. రాఖీ వేడుకలతో ప్రతి ఇంట సంతోషకరమైన వాతావరణం నెలకొంది.గాజులపల్లె గ్రామం ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో టీచర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చిన్నారులు చిట్టి చేతులకు రాఖీలు కట్టుకొని మురిసిపోయారు. రాఖీ వేడుకలతో ప్రతి ఇంట సంతోషకరమైన వాతావరణం నెలకొంది.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా డివి నాయక్ ఎంపిక..



పాణ్యం ఆగస్టు 28 పల్లె వెలుగు : ఉమ్మడి కర్నూలు జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల పీడి డివి నాయక్ ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా జయచంద్ర ప్రసాద్ తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగి కర్నూలు లోని క్రిష్ణ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా ఈ నెల 29 న ఈ అవార్డు ఆయనకు అంచేస్తారని ప్రిన్సిపాల్ తెలీపారు, క్రీడాభివృద్ధికి డివినాయక్ చేసిన సేవలకు ఈ అవార్డు దక్కినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎండీ మిద్దె శివరాం, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది ఆయనను అభినందించారు

# శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో

## ఘనంగా జరిగిన రక్షాబంధన్ కార్యక్రమం.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం లోగల శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా జరిగినది.. ఈ కార్యక్రమం







గురించి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్ర అనుబంధానికి సజీవ సాక్ష్యం రక్షాబంధన్ పండుగ. ప్రతి ఏటా శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ వేడుకను దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుపుకుంటారు. అందుకే దీనిని 'రాఖీ పౌర్ణమి' లేదా 'శ్రావణ పౌర్ణమి' అని కూడా పిలుస్తారు. కులమతాలకు అతీతంగా, కేవలం రక్తసంబంధానికే పరిమితం కాకుండా సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే గొప్ప సాంస్కృతిక పండుగ ఇది.రక్షణకు నిలువెత్తు రూపం "రాఖీ""రక్షా బంధన్" అంటే రక్షణ కల్పించే బంధం అని అర్థం. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు ప్రేమానురాగాలతో రాఖీ (రక్షా సూత్రం) కడతారు. తమ సోదరుడు ఆయురారోగ్యాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కాంక్షిస్తారు. ప్రతిగా సోదరులు తమ సోదరీమణులకు జీవితాంతం తోడుగా ఉంటామని, ఎలాంటి కష్టం వచ్చినా రక్షిస్తామని వాగ్దానం చేస్తూ బహుమతులు అందజేస్తారు మీరందరూ కూడా మీ అక్క చెల్లెళ్లకు తోడుగా ఉంటారని ప్రధాన సారాంశం. పాఠశాల యాజమాన్యం రామేశ్వరరావు రాఘవేంద్రరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# మహానందిలో పల్లకి సేవ



మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు శుక్రవారం పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయ వేద పండితులు, అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజల అనంతరం ఆలయ ప్రాకారంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# ముగతి నాగలదిన్నె రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మించాలి

- మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు
- జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 29 నందవరం మండలంలోని ముగతి గ్రామం నుంచి నాగలదిన్నె వరకు గుంతలమయంగా మారిన ఆర్అండ్‌బీ రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మించాలని కోరుతూ మాధవరావు దేశాయ్ కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమార్‌కు వినతిపత్రం అందజేశారు.నందవరం వెలుగు కార్యాలయంలో నందవరం,ఎమ్మిగనూరు,గోనెగండ్ల మండలాలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ నూరుల్ కమార్ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాధవరావు దేశాయ్ రహదారి సమస్యను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ముగతి నుంచి నాగలదిన్నె వరకు ఉన్న రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ రహదారిపై స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించారని పేర్కొన్నారు.అదేవిధంగా నందవరం గ్రామంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట



డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోయి రహదారి తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు.గతంలో ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా పోలీస్‌స్టేషన్ ముందు భాగంలో సీసీ రోడ్డు నిర్మాణానికి అధికారులు అంచనాలు కూడా సిద్ధం చేశారని తెలిపారు.కావున ముగతి-- నాగలదిన్నె రహదారి అభివృద్ధికి అవసరమైన నిధులు, అనుమతులు మంజూరు చేసి, డబుల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మాధవరావు దేశాయ్ జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

# ప్రజా ఆస్తులు ప్రజల కోసమే

## సెప్టెంబర్ 2 నుంచి నంద్యాలలో పోస్టుకార్డు ఉద్యమం

- ఆర్ ఏ ఆర్ ఎస్ లోని తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలి.. నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపును రద్దు చేయాలి.
- అఖిలపక్ష ఐక్యవేదిక సమావేశంలో కీలక నిర్ణయం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల రాయలసీమ సాధన సమితి కార్యాలయంలో ఆగస్టు 27 గురువారం రాత్రి అఖిలపక్ష ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఐక్యవేదిక కన్వీనర్ ఏర్వ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ ఏ ఆర్ ఎస్)లో ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని తక్షణమే తరలించడం, నూనెపల్లె మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన రెండు ఎకరాల స్థలాన్ని రద్దు చేయడం వంటి రెండు ప్రధాన ప్రజా సమస్యలపై ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించారు.

ఈ రెండు అంశాలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు పి జి ఆర్ ఎస్ లో పిటిషన్ సమర్పించిన నేపథ్యంలో, ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వచ్చేలా మరింత ప్రజా ఒత్తిడి తీసుకురావడానికి చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

వ్యవసాయ పరిశోధనను పరిరక్షించడం, రైతులకు అవసరమైన మార్కెటింగ్ మౌలిక వసతులను కాపాడటం అనేవి కేవలం రైతులకు సంబంధించిన అంశాలు కావనీ.. ప్రజల ఆహార భద్రతకు సంబంధించిన కీలకమైన ప్రజా సమస్యలని సమావేశం అభిప్రాయపడింది.



సెప్టెంబర్ 2 నుంచి పోస్టుకార్డు ఉద్యమం

ప్రజా అభిప్రాయాన్ని నేరుగా ప్రభుత్వానికి తెలియజేసి, ఈ రెండు అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకునేలా ప్రజా ఒత్తిడి పెంచాలని సమావేశం నిర్ణయించింది.

అందులో భాగంగా సెప్టెంబర్ 2, 2026 నుంచి నంద్యాల జిల్లావ్యాప్తంగా "ప్రజా అభిప్రాయ పోస్టుకార్డు" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని అఖిలపక్ష ఐక్యవేదిక తీర్మానించింది.

ఈ కార్యక్రమానికి తొలిదశగా సెప్టెంబర్ 2న నంద్యాల సాయిబాబా నగర్ సెంటర్ నుంచి శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు.

"ప్రజా ఆస్తులు ప్రజల ప్రయోజనాలకే.. రైతుల భవిష్యత్తు, ప్రజల ఆహార భద్రత కోసం ప్రజల గొంతు ప్రభుత్వానికి వినిపించాలి" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐక్యవేదిక నాయకులు తెలిపారు.

ఈ సమావేశంలో సీపీఐ ఏపీ రైతు సంఘం నాయకులు సోమన్న, సురేష్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, అడ్వకేట్ శంకరయ్య, ఎస్ డి పి ఐ నాయకులు ఎజాస్ హుస్సేన్, మజీద్ ఖాన్, అక్తార్, క్రిస్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్ , రైతు నాయకులు కృష్ణ మోహన్, రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు బొజ్జా దశరథరామిరెడ్డి, యర్రం శంకర్ రెడ్డి , రాఘవేంద్ర, ప్రొఫెసర్ శివరాం రెడ్డి , మోహన్ బాబు, మహేశ్వర్ రెడ్డి, హుస్సేన్, తదితరులు పాల్గొని తదుపరి కార్యాచరణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ప్రజల భాగస్వామ్యంతో ఈ రెండు ప్రజాహిత కార్యక్రమాలపై ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి పెంచి, సానుకూల నిర్ణయం సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- అర్జీలను తక్షణమే పరిష్కరించాలి: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి
- మాధవినగర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 'గ్రీవెన్స్ డే'
- అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాణ్యం శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి స్పష్టం చేశారు. స్థానిక మాధవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'గ్రీవెన్స్ డే' కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి ఆమె స్వయంగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తక్షణమే పరిష్కరించదగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దిష్ట కాలవ్యవధిలోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమాలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ అమర వీరుల కు ఘన నివాళులు:సిపిఎం.

## విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో 2000 సంవత్సరం విద్యుత్ ఛార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి నారా చంద్రబాబు నాయుడు అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డిల ప్రాణాలను బలిగొన్నదని వారందరికీ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ముందుగా అమరవీరుల చిత్రపటాలకు సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సీనియర్ నాయకుడు తోట మద్దులు పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, టి రామచంద్రుడు నరసింహా నాయక్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, డి మౌలాలి, మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, వీరితో పాటు ప్రజాసంఘాల నాయకులు ఎంఆర్ నాయక్, శివ,జైలాన్,వీరసేన,మాధవరావు, శ్రీనివాసులు, డేవిడ్, రానా, నరసింహ తదితరులు పాల్గొన్నారు.
అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు మాట్లాడుతూ 2000 సంవత్సరం లో అప్పటి టిడిపి ప్రభుత్వం కేవలం 900 కోట్ల రూపాయలు ప్రజల పైన విద్యుత్ బారాలను మోపితే ప్రతి పట్టణం నుండి ఉద్యమాలు తీవ్రతరంగా జరిగాయని ముఖ్యంగా ప్రజలందరి నుంచి తీవ్రమైనటువంటి వ్యతిరేకత ఏర్పడి ప్రజలు కూడా బిల్లులు మేము చెల్లించబోమని భీష్మించుకుని



కూర్చున్న ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు . ప్రతి గ్రామం నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయిలలోనే కాకుండా రాష్ట్రస్థాయి ఉద్యమంగా తీవ్ర రూపం దాల్చడంతో వామపక్ష పార్టీలు,ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టగా అక్కడకి వెళ్లిన కార్యకర్తలపై నీటిపిరంగులు లబ్బర్ బుల్లెట్లతో, లాఠి చార్జీలతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే పోరాటం చేయడం జరిగిందని తెలిపారు. చంద్రబాబు నియంతృత్వ విధానానికి క్రూరమైన ప్రభుత్వ ధమనకాండ కు సిపిఎం పార్టీ నాయకులుగా ఉన్నటువంటి బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి,రామకృష్ణ లను ఆ పోరాటంలో టిడిపి ప్రభుత్వం బలిగొన్నదని, నాటి నుండి ఏర్పడిన ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలను పెంచాలంటే కరెంటు షాక్ తగిలి ప్రభుత్వాలు కూలిపోయే అవకాశం ఉందని, టిడిపి ప్రభుత్వం కూలిపోయిన తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదల జోలికి వెళ్లలేదని ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వ హాయంలో విద్యుత్ ఒప్పందాలను ప్రైవేటు , కార్పొరేట్ లను భాగస్వామ్యం చేయడం వలన ప్రజల పైన మోయలేని ధరలు వేయడం జరుగుతుందని చెప్పారు . ఇప్పటికే 36 వేల కోట్ల రూపాయలు ప్రజల పైన సర్చార్జీల పేరుతో విధించడం జరుగుతుందని చెప్పారు . అదేవిధంగా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడీ చేసేందుకు పన్నాగం పడుతుందని, ఈ మధ్యకాలంలో ప్రజలకు అనుభవం లేని డిజిటల్ చెల్లింపులను మాత్రమే విద్యుత్ చార్జీలను చెల్లించాలని కోరడం చాలా దుర్మార్గమని వీటికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో పోరాటం చేయాలని అంతేకాకుండా అన్ని రకాల ప్రజలను ముఖ్యంగా రైతులను, వ్యవసాయ కార్మికులను, కార్మికులను ఇబ్బందులకు గురి చేసే విధానాలను అవలంబిస్తూ పెట్టుబడిదారులకు కాపాడు సంస్థలకు ఊడిగం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలందరినీ సమీకరణ చేసి కూటమి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలింపచేసినపుడే విద్యుత్ అమర వీరులకు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు.

# ప్రజా పోరాటాల స్ఫూర్తి ప్రదాత అమరజీవి కామ్రేడ్ బిజీ మాదన్న,

**బిజీ.మాదన్న 9వ వర్ధంతి సందర్భంగా స్థూపానికి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ నాయకులు,**





ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 29 భూ పోరాటాలు, పేదలు--బలహీన వర్గాల హక్కుల కోసం సాగించిన ప్రజా పోరాటాలకు తన జీవితాన్ని అంకితం చేసిన అమరజీవి కామ్రేడ్ బిజీ మాదన్న ఆశయాలను నేటి తరానికి అందించి, వాటిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి నాయకత్వంపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య తెలిపారు. అమరజీవి కామ్రేడ్ బిజీ మాదన్న 9వ వర్ధంతి సందర్భంగా, ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కే.తిమ్మాపురం గ్రామంలో ఆయన స్థూపం వద్ద సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకునే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ
ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గం ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా భూస్వాములు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాన్ని నడిపి ప్రజలకు రక్షణ కవచంగా నిలిచిన ఘనత బిజీ మాదనకే దక్కిందని వారు తెలిపారు.
అంతేకాకుండా పేదలకు భూమి, గుడిసెలకు పట్టాలు, కూలీలకు ఉపాధి, రైతులకు సాగునీరు, కార్మికులకు హక్కులు, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం కోసం బిజీ మాదన్న నిరంతరం ప్రజల మధ్య ఉండి పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను కేవలం అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికే పరిమితం కాకుండా, వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహించడం ఆయన ప్రత్యేకత అని అన్నారు.
అంతే కాకుండా కలగట్ల సమీపంలో ఉన్న కొండమ్మ చెరువు నిర్మాణంకై 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం కొనసాగించి సాధించిన వ్యక్తి బిజీ మాదన్నని వారు గుర్తు చేశారు. ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి, న్యాయం జరిగే వరకు పోరాడిన బిజీ మాదన్న జీవితం నేటి యువతకు, కమ్యూనిస్టు కార్యకర్తలకు ఆదర్శప్రాయమని అన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను సమీకరించి మరింత బలమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. బిజీ మాదన్న ఆశయాలను కేవలం వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, పేదల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు అన్నారు.
అమరజీవి కామ్రేడ్ బిజీ మాదన్న చూపిన పోరాట మార్గంలో నడుస్తూ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం సిపిఐ నిరంతరం ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, భాస్కర్ యాదవ్, విరుపాక్షి,
సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు, సోమేశ్వర్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు బీటీ చిన్నన్న, నాగప్ప,దాదావలి,బజారి, వెంకటేష్,విరుపాక్షి నాయుడు,
తిమ్మ గురుడు, వీరేష్, విజేంద్ర, వెంకటేష్.నాగేంద్ర.నరసింహులు ప్రవీణ్.ప్రేమ్ కుమార్ సిపిఐ పార్టీ కార్మిక సంఘం రైతు సంఘం తిమ్మాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఓ మనిషి శ్రమయే నీ ఆయుధం గెలుపే నీ గమ్యం

పల్లె వెలుగు:మనిషి జీవితం కష్టసుఖాల సంగమం పనుల ప్రాధాన్యాన్ని బట్టిఎంపిక చేసుకుంటాడు.కష్టమున్న పనులను పక్కకు నెట్టి సులభమైన పనులు చేయడానికిఆసక్తి చూపుతాడు.ఇష్టమైన సులువైన పనులనే చేస్తూ కష్టమైన వాటికి దూరంగా ఉంటే జీవితం బాగుంటుందనిమనిషి భావిస్తాడు.కానీ అది వాస్తవం కాదు మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దే పనులు చేయడంలోఎన్ని అవాంతరాలు ఎదురైనవాటి పైఇష్టంపెంచుకోవాలి.విజయం సాధించాలి మధ్యలో వదిలి వెళ్ళవద్దు అప్పుడే జీవితం అద్భుతంగా మారుతుంది.ఓ మనిషి కష్టమని వెనుకడుగు వేయకు అప్పుడు ఎక్కడి పనులు అక్కడే ఆగిపోతాయి.కష్టమైన పనిని ఇష్టంగా మార్చుకో జీవితం అద్భుతంగా మారుతుంది.భయము నిన్ను పిరికివాన్ని చేస్తుంది నిరాశ నిస్పృహల్లోకినెట్టివేస్తుంది నీ ఆలోచనలకుకళ్ళెం వేస్తుంది నీలో పరాధీనతను పెంచుతుంది.సందేహాలు నిన్ను సంక్లిష్టంలోకి నెట్టుతాయి నేను చేయలేను అనే నిరశావాధాన్ని పెంచి పోషిస్తుంది బాధ్యత నిన్ను బలవంతున్ని చేస్తుంది.సవాళ్లను చూసి పారిపోకు యువతాసమయంలోనే నీ గెలుపు దాగి ఉందని గుర్తించుకో సమయాన్ని పెట్టుబడిగా పెట్టు పనినే దైవంగ బావించు అప్పుడు ప్రగతి నీవశమౌతుంది.చెమట చుక్కలు చిందించనిదే విజయం.నీ చెంతకు చేరదు కఠినమైన మార్గంలో నడవనిదే గమ్యం నీకు దారి చూపదు ఓటమి అనేది ముగింపు కాదు.అదిఅనుభవాలకు పునాదిఅది జీవితానికి ఒక కొత్త పాఠం గుణపాఠం నేర్పుతుంది.శ్రమ వినియోగంలో నైపుణ్యాన్నిపెంచుతుంది.ఉత్పాదకత ఉపాధి ఆదాయ సృష్టి పెరిగిమెరుగైన జీవన నాణ్యతసిద్ధిస్తుంది. కష్టాలను ప్రేమిస్తే నువ్వే రేపటి చరిత్రకుప్రాణం పోస్తావు లే యువత మేలుకో నీసంకల్పానికి ఏది సాటి రాదు ఇష్టపడి శ్రమించు కష్టాన్ని జయించు స్ఫూర్తి శిఖరమైనిలువాలి.అప్పుడే ఈ జగత్తు నీకు సలాం చేస్తుంది గుర్తుంచుకో యువతరమా బండరాయి దెబ్బలకు తట్టుకుంటేనే శిల్పంగా మారుతుంది.నువ్వు పడే ప్రతి కష్టం నీ రేపటి అద్భుత విజయానికి పునాది




అవుతుంది.ఉన్నతశిఖరాన్ని అధిరోహించు.ఉజ్వల భవిష్యత్తును చేరుకోవికసిత భారత్ లక్ష్య సాధనలో నీవే సారథివై నిలవాలి.ఆత్మనిర్భరతతోదేశాభివృద్ధిని సాధించాలి.నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం రచయిత కాలమిస్ట్ హైదరాబాద్.

# పొదుపు మహిళలకు జీరో ప్రావర్టీ పై

దొర్నిపాడు ఆగస్టు 28 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దుర్గంపాడు వెలుగు



కార్యాలయం నందు శుక్రవారం ఏపీఎం బాబు ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు జీరో ప్రావర్టీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ వై బి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన సంఘ సభ్యుల తో ముఖాముఖి సమావేశం నిర్వహించిపొదుపు మహిళలకు ఉన్న సందేహాలను వివరించి నివృత్తి చేశారు, పేద నీరు పేదలను ఏవిందగా గుర్తించాలి అనేది వివరిస్తూ పదహారు సూచికలను వివరించి గ్రామ సంఘాల ద్వారా గుర్తించాలని తెలియజేశారు,అనంతరం సిబ్బందికి తగిన సూచనలను తెలియజేశారుఈ కార్యక్రమంలో పొదుపు మహిళలుసిబ్బంది పాల్గొన్నారు

# ధరల మంట.. అల్లాడుతున్న సామాన్యుడు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సీపీఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ విమర్శించారు.




ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సాయిబాబానగర్ సర్కిల్ వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ బియ్యం, పప్పులు, చక్కెర, వంటనూనె తదితర నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దళారులు, వ్యాపారులు అక్రమ నిల్వలతో కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. అక్రమ నిల్వలపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీడీఎస్ ద్వారా గతంలో మాదిరిగా బియ్యం, కందిపప్పు, చక్కెర తదితర నిత్యావసరాలను చౌక ధరలకు పంపిణీ చేయాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే చలో కలెక్టరేట్ చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. నాగరాముడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు డి. శ్రీనివాసులు, మహిళా సమాఖ్య నాయకులు సుశీలమ్మ, సరోజమ్మ, హుస్సేన్అమ్మ, నాగేశ్వరరావు, రమాదేవి, నాగార్జున, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండోలో జననికి స్వర్ణం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. 28-శ్రీకాకుళంలో ఆగస్టు 20, 22, 23 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థిని పి. జనని స్వర్ణ పతకం సాధించింది. జూనియర్ అండర్--49 కేజీల విభాగంలో పోటీపడి ప్రథమ స్థానంలో నిలిచింది. డిప్లొమా ఈఈఈ చదువుతున్న జనని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావడంపై ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ హరి ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి అభినందించారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ విల్సన్ కుమార్, జనని తల్లిదండ్రులు, అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు.



# పుట్టుపల్లెలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం





మహానంది, పల్లె వెలుగు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం మజరా గ్రామమైన పుట్టుపల్లెలో మండల జనసేన నాయకులు, మెగా యూత్ ఫోర్స్ శ్రీశైలం కన్వీనర్ మారెడ్డి రామయ్య విద్యార్థులు దిమ్మ నాగపుల్లయ్య రూ. 5 వేలు, కొల్లి లిఖిత రూ. 3 వేలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు కష్టపడాలన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జైపాల్, అశోక్, మహానంది దేవస్థానం దర్మకర్త కొల్లి దీప, పూజిత, దేవరాజు, మధు, చంద్ర, తిరుపాలు,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు వార్తకు స్పందన

**ఎస్సీ కాలనీలో నీటి సరఫరా**




పల్లె వెలుగు

కడమల కాల్వ ఎస్సీ కాలనీలో

తాగునీటికి ఇబ్బందులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 26 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాల్వ గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీలో ఆర్సీఎం చర్చి దగ్గర ఉన్న బోర్ ద్వారా కాలనీకి నీటి సరఫరా జరుగుతూ ఉంది. గత మూడు రోజులుగా బోరు చెడిపోవడంతో, అర కిలోమీటర్ దూరంలో ఉన్న ఎరుకల కాలనీ నుండి మహిళలు నీళ్లు తెచ్చుకుంటూ అవస్థలు పడుతున్నారు. ఈ విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బోరును మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పల్లె వెలుగు కథనానికి స్పందన

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 28: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమలకాలు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి సరఫరాకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎస్సీ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు అన్న శీర్షిక ఈనెల 27న పల్లె వెలుగులో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకున్నారు. కాలనీలో బోరు మరమ్మతుకు నోచుకోలేదని తెలుసుకున్న పంచాయతీ అధికారులు రంగంలోకి దిగారు. పరిశీలించిన అనంతరం మోటర్ స్టార్టర్ లో ఏర్పడిన లోపం కారణంగానే నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని గుర్తించారు. స్టార్టర్ కు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. చిన్న మరమ్మత్తును గుర్తించకపోవడంతో మూడు రోజులపాటు ఎస్సీ కాలని ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడాల్సి వచ్చింది. ఈ విషయాన్ని వెలుగులోకి తె చ్చి నీటి సమస్యను పరిష్కరించినందుకు పల్లె వెలుగు పత్రికకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జెఎస్డబ్ల్యు సిమెంట్ ఫ్యాక్టరీ వారి ఆధ్వర్యంలో

# ఉచిత స్కూల్ బ్యాగ్స్ పంపిణీ...

**ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ టిడిపి నాయకురాలు లక్ష్మీదేవి.**

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి






గ్రామంలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ లకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ పెన్ను మెటీరియల్ 67 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ జిందాల్ ఫ్యాక్టరీ సహకారంతో ముందుకు వచ్చి గతంలో కూడా మా గ్రామానికి ఎన్నో విధాలుగా జిందాల్ సిమెంట్ వారి సహకారం అందుతుందని అందులో భాగంగా గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందించడం వలన వారికి ఎంతో సహాయంగా ఉంటుందని కంపెనీ వారికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఎమ్ విజయలక్ష్మి , స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జ్యోతి , రాజేష్ ,పాపారావు తదితర ఉపాధ్యక్షుడు యాజమాన్యం గ్రామ టిడిపి కార్యకర్తలు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# సర్వేయర్ల పనితీరుపై అసంతృప్తి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 28 : బండి ఆత్మకూరు మండలంలో విలేజ్ సర్వేయర్ల పనితీరుపై జిల్లా సర్వే శాఖ ఏడి రామ్మోహన్, ఐఓఎస్ చెన్నయ్య, అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యా లయాన్ని సందర్శించారు.



అనంతరం మండల విలేజ్ సర్వేయర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పివిఆర్ సమస్యలు భూ సమస్యలు జాయింట్ ఎల్పిఎం సర్వేనెంబర్ సబ్ డివిజన్లో పట్టా సబ్ డివిజన్ అర్జీలు, ఆఫ్లైన్ అర్జీల పురోగతిపై అధికారులు సమీక్ష నిర్వహించారు. పెండింగ్ సమస్యలపై సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ సర్వేయర్లు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అంటూ ఆగ్రహించారు. సర్వేయర్ల పనితీరుపై మార్పు రాకపోతే గ్రామాలలో తామే పర్యటనలు నిర్వహించి సమస్యలను పరిశీలిస్తామని నిర్లక్ష్యంగా వ్యవహరించిన సర్వేయర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ పద్మావతమ్మ మండల సర్వేయర్ నాగప్రసాద్ తోపాటు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# వ్యవస్థాగత మార్పుకు శ్రీకారం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 28: గ్రామీణ పరిపాలనలో వ్యవస్థాగత మార్పుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శులు నామకరణాన్ని పంచాయతీ ఆఫీసర్లుగా మార్చడం జరిగింది. పునర్వ్యవస్థీకరణ నిబంధనల ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొత్తం 14,989 పంచాయతీ కార్యదర్శుల పోస్టులను పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లుగా మార్చారు. పంచాయతీ కార్యదర్శులు క్యాడర్ను 359 రూర్బన్ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లుగాను, 3082 గ్రేడ్ వన్ గాను, 3163 గాను, 6747 గ్రేడ్ 3లతో పాటు 1638 అడిషనల్ గ్రేట్ త్రి పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లుగాను, హేతుబద్ధీకరించడం జరిగింది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 2025 పునర్వ్యవస్థీకరణ నిబంధనల ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పంచాయతీ కార్యదర్శి పోస్టులను పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా మార్చడం, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం ఉద్యోగుల ప్రక్రియను ఒకేసారి నిర్వహించాలని పంచాయతీరాజ్ కమిషనర్ తేజ మైలవరపు ఇచ్చిన ఆదేశాలలో పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 2025 అమలు కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అమలు కమిటీలు పంచాయతీ కార్యదర్శులను కొత్త స్థానిక కేడర్ కు కేటాయించేటప్పుడు వారు కొత్తగా హేతుబద్ధీకరించబడిన పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ హోదా కూడా ఏకకాలంలో పొందేలా చూడాల్సి ఉంటుంది. స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు మండల పరిషత్ అధికారులందరికీ లాగిన్ ను ఏర్పాటు చేశారు సదర్ లాగిన్ ద్వారా పోర్టల్ నందు లాగిన్ అయి వారి పరిధిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ వన్ నుండి గ్రేడ్ 6 ( డిజిటల్ సహాయకులు) వరకు అందరి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. పంచాయతీ పోర్టల్ లో డేటాను నమోదు చేసిన తర్వాత సంబంధిత పంచాయతీ కార్యదర్శి సర్వీస్ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ వివరాలను మండల పరిషత్ అధికారి ఉద్యోగులకు అసలు సర్వీస్ రిజిస్టర్ తో సాయి పోల్చి ఆడిట్ చేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ధ్రువీకరణ పత్రంపై సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అనంతరం జిల్లా పంచాయతీ అధికారి జాబితాను పరిశీలించి కమిషనరేట్ కు పంపాల్సి ఉంటుంది. తదనంతరం స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో సీనియర్ జాబితాను విడుదల చేస్తారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతూ ఉంది. ప్రత్యేకించి గ్రామపంచాయతీల పరిపాలనను మరింత బలోపేతం చేయడం కోసం ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా మరియు సమర్థవంతంగా అందించడం కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తూ ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి విధానాన్ని పునః సమక్షించి, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారి ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ రీ కేటగిరైజేషన్ ప్రక్రియను చేపడుతూ ఉంది. గ్రామపంచాయతీ అనేది ప్రజలకు అత్యంత సమీపంలోని స్థానిక స్వపరిపాలన సంస్థ. అందువలన ప్రతి గ్రామ పంచాయతీకి తగిన మానవ వనరులను అందించడం అత్యవసరం. ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించడం ద్వారా ఒక గ్రామ పంచాయతీ ఒక కార్యదర్శి మెరుగైన పాలన అనే లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపడుతూ ఉంది. మరి కొద్ది రోజుల్లోనే ఈ విధానం అమలులోకి వచ్చే అవకాశం ఉంది.



# గాజులపల్లెలో పల్లె వెలుగు కథనానికి స్పందన

- **డ్రైనేజీ కాలవలు శుభ్రపరిచిన పారిశుధ్య కార్మికులు.**
- **దోమల బెడదకు పరిష్కారం చూపాలని ప్రజల విజ్ఞప్తి.**

పల్లె వెలుగు కథనానికి స్పందన





**మహానంది, పల్లె వెలుగు**


పల్లె వెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని పలు డ్రైనేజీ కాలవలు పారిశుద్ధ్య కార్మికులు శుభ్రపరిచారు. పారిశుద్ధ్యం లోపించడంతో పగలు, రాత్రి తేడా లేకుండా దోమల బెడద విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పల్లె వెలుగు దినపత్రికలో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి గ్రామంలోని పలు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేశారు. గురువారం గాజులపల్లెలో దోమల దండయాత్ర,స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఎక్కడ...?నిధులు లేవు సాకుతో నిర్లక్ష్యం..,వీధుల్లో ఎక్కడికక్కడ పారిశుధ్య లోపం.,ఓపెన్ డ్రెయిన్లతో విజృంభిస్తున్న దోమలు,జాడలేని ఫాగింగ్.బ్లీచింగ్.పిచికారి.,అనారోగ్యం పాలవుతున్న ప్రజలు, చిత్తడిగా మారిన రహదారులు అనే శీర్షికలతో పల్లె వెలుగులో ప్రచురితమైన కథనాలు అధికారుల దృష్టికి వెళ్ళటంతో ఈ చర్యలు చేపట్టారు.అయితే గ్రామంలో ఫాంగింగ్, బ్లీచింగ్, పిచికారి చేస్తే ఎంతో కొంత దోమలను నివారించే ఆస్కారం ఉంటుంది. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో రోజురోజుకూ దోమల బెడద ఎక్కువవుతోంది. బయటకు వస్తే దోమలతో తట్టుకోలేకపోతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల వల్ల డెంగ్యూ , మలేరియా వంటి వ్యాధులు సోకుతాయని భయపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దోమల నివారణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.రక్షాబంధన్ శిల్పా రవిరెడ్డికి నంద్యాల నియోజకవర్గానికి మహిళల ఆత్మీయతకు శిల్పా రవిచంద్ర కిషోర్





పండగ వేళ నంద్యాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి నంద్యాల మహిళలు, వైఎస్సార్సీపీ మహిళా నేతలు ఘనంగా రాఖీలు కట్టి తమ సోదరభావ్యాన్ని చాటుకున్నారు.

శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసానికి మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా చెందిన పలువురు మహిళలు, అక్కాచెల్లెళ్ళు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమను సోదరుడిలా ఆదరిస్తూ, ఎల్లవేళలా అండగా నిలుస్తున్నందుకు మహిళలు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. తనకు రాఖీ కట్టిన ప్రతి అక్కాచెల్లెలికి ఆయన రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నంద్యాల ఆడపడుచులందరికీ తాను ఎల్లప్పుడూ ఒక అన్నగా, తమ్ముడిగా అండగా ఉంటానని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## అమరులైన మరియు పదవీ విరమణ చేసిన సిబ్బంది కుటుంబాల

# సంక్షేమంపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖలో పదవీ విరమణ చేసిన అధికారులు మరియు విధులు నిర్వహిస్తూ అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో సంక్షేమ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ చేసిన అధికారులు, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. వారికి ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు అందిన వివిధ సంక్షేమ ప్రయోజనాలు, ఆర్థిక బెనిఫిట్స్, పెన్షన్ మరియు ఇతర ప్రయోజనాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా, ఇంకా అందాల్సి ఉన్న బెనిఫిట్స్, పరిష్కరించాల్సిన పెండింగ్ అంశాలు, ఆయా కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ చర్చించారు. పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన అధికారులు, అలాగే విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన ప్రతి ప్రయోజనం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న బెనిఫిట్స్‌కు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, త్వరలోనే అర్హులైన వారికి రావాల్సిన అన్ని ప్రయోజనాలను అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ స్పష్టంగా ఆదేశించారు.

పదవీ విరమణ చేసిన అధికారులు మరియు అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ సూచించారు.

ఈ సమావేశం ద్వారా పోలీసు శాఖలో సేవలందించిన రిటైర్డ్ అధికారులు, విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంపై జిల్లా పోలీస్ శాఖకు ఉన్న నిబద్ధతను మరోసారి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ , జిల్లా పరిపాలన అధికారులు వీరన్న, ఖాదర్ భాషా ,కవిత, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి నాయక్ పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



సిద్దిపేట,నంగునూరు, ఆగస్టు 28 నంగునూర్ మండలం లో రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) వేడుకలు శుక్రవారం నాడు అత్యంత వైభవంగా, అట్టహాసంగా జరిగాయి. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్ర బంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.ఉదయం నుంచే సోదరీమణులు సాంప్రదాయ దుస్తులు ధరించి, తమ సోదరులకు నుదుట తిలకం దిద్ది, హారతులు ఇచ్చి రాఖీలు కట్టారు. తమ అన్నదమ్ములు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మిఠాయిలు తినిపించారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు రక్షణగా ఉంటామని మాట ఇస్తూ, వారికి ప్రత్యేక కానుకలు, నగదు అందజేసి తమ ప్రేమను చాటుకున్నారు.పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని మార్కెట్లు, స్వీట్ షాపులు, రాఖీ స్టాళ్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. దూర ప్రాంతాల నుంచి సోదరుల వద్దకు వెళ్లే మహిళా ప్రయాణికులతో బస్సులు, రోడ్లన్నీ రద్దీగా మారాయి. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని పండుగ ప్రాముఖ్యతను చాటారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మండల వ్యాప్తంగా భద్రతా చర్యలు పర్యవేక్షించారు.మండల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మరియు వివిధ సంఘాల నాయకులు మండల ప్రజలందరికీ రక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను, కుటుంబ బంధాల మధురిమలను గుర్తుచేసిందని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జాప్యం వద్దు అనంత అరణ్య, విబిజి రామ్‌జీ, జలధార--

# జలహారతి పనులకు వేగం పెంచాలి.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. అనంత అరణ్య ప్లాంటేషన్, విబిజి రామ్‌జీ లేబర్ మొబిలైజేషన్, జలధార--జలహారతి పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

55 పాఠశాలల్లో అనంత అరణ్య ప్లాంటేషన్

జిల్లాలోని 55 పాఠశాలల్లో అల్ట్రా హై-డెన్సిటీ ప్లాంటేషన్ విధానంలో మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 93.6 ఎకరాల్లో ప్లాంటేషన్ చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 9 ఎకరాల్లో మాత్రమే పనులు పూర్తికావడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన ప్రాంతాల్లో పనులు చేపట్టేందుకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, ప్రత్యేక ప్రొఫార్మా ద్వారా వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

35 వేల మంది శ్రామికులు మొబిలైజేషన్ లక్ష్యం పూర్తి చేయాలనీ, విబిజి రామ్‌జీ కార్యక్రమంలో భాగంగా 35,000 మంది శ్రామికులు మొబిలైజేషన్ లక్ష్యానికి గాను ఇప్పటివరకు 25,000 మంది మాత్రమే సాధించినట్లు అధికారులు వివరించారు..28 మండలాల్లో పురోగతిని సమీక్షించిన కలెక్టర్, వెనుకబడిన మండలాల్లో కారణాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రేపు లేదా ఎల్లుండిలోగా నిర్దేశిత 35 వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



జలధార--జలహారతి పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలి

జలధార--జలహారతి

పథకం కింద మంజూరైన పనులన్నింటినీ వెంటనే గ్రౌండింగ్ చేసి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు..మంజూరైన పనులు ప్రారంభ దశలోనే నిలిచిపోకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు..ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారుల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, వేగవంతమైన చర్యలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి సూర్యనారాయణతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పులి వారి కళ్యాణ వేడుకల్లో రెడ్యం దంపతులు



కడప ప్రతినిధి ఆగష్టు 28 కర్నూలు పట్టణంలోని ప్రేమ్‌నగర్, వెంకటరమణ కాలనీకి చెందిన పులి శశికళ, పులి చంద్రశేఖర్‌రెడ్డి దంపతుల ఏకైక కుమార్తె శ్రేయారెడ్డి వివాహం గౌతమ్‌రెడ్డితో శుక్రవారం పులివెందుల పట్టణంలోని ఎస్‌సీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.

ఈ కళ్యాణ వేడుకలకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి రెడ్యం లక్ష్మీ ప్రసన్న దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు కలకాలం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ అక్షింతలు వేసి ఆశీర్వచనాలు అందించారు.

వివాహ వేడుకలకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## నెమలి పింఛం అలంకారంలో

# అమ్మవారి దర్శనం

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో శ్రావణమాసం మూడవ శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారు నెమలి పింఛాములతో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేక అర్చనలు, హోమాలు నిర్వహించారు. తమిళనాడు నుంచి తెచ్చిన నెమలిపింఛాలతో అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# దేవరగట్టులో 30న టెంకాయల వేలంపాటలు



హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 28 ప్రముఖ పుణ్యక్షేత్రమైన దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30వ తేదీన టెంకాయల వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వీర నాగప్ప తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ వీర నాగప్ప ఆధ్వర్యంలో జరిగే ఈ వేలంపాటల్లో పాల్గొనదలచిన వారు ముందుగా రూ.5,000 డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు. వేలంపాటలో టెంకాయల హక్కు దక్కించుకున్న వారు వెంటనే వేలం మొత్తాన్ని చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వేలంపాటలు ఆలయ కమిటీ చైర్మన్, ఉప చైర్మన్, కమిటీ సభ్యులు, నేరికి, తాండ, కొత్తపేట, దేవరగట్టు గ్రామాల పెద్దలు, భక్తుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు, ఆసక్తి ఉన్న వేలంపాటదారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరింది.

## వీరభద్రేశ్వర స్వామి పూజకు

# ఈబీజీ గోవింద్ గౌడ్‌కు ఆహ్వానం

హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 28 పెద్దహ్యాట్ గ్రామంలో ఈ నెల 31వ తేదీన శ్రీ



వీరభద్రేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్‌ను గ్రామస్తులు, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పంపయ స్వామి, మలయ్య, వీరేష్, రాము, తిరుపతి, బసవ, రామ తదితరులు ఈబీజీ గోవింద్ గౌడ్‌ను కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు. గ్రామస్తులు, ఆలయ అర్చకులు అందించిన ఆత్మీయ ఆహ్వానాన్ని ఈబీజీ గోవింద్ గౌడ్ సంతోషంగా స్వీకరించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సంప్రదాయాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. దేవాలయ పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి

# 355 వ వార్షిక ఆరాధన మహోత్సవంలో,



నందవరం పల్లె వెలుగు ఆగస్టు 28 1. ట్రాఫిక్ సూచనలకు సంబంధించి ముగతి సర్కిల్ వద్ద మరియు ధర్మపురం టోల్గేట్ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.

2. రాత్రిపూట ధర్మపురం టోల్గేట్ వద్ద అర్ధరాత్రి 12 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు స్టాప్ అండ్ ఫేస్ వాష్ ప్రోగ్రాం ఏర్పాటు చేయబడును.
3. రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం జరిగింది.
4. వాహనాల యొక్క స్పీడు తగ్గించుట కొరకు బారికేడ్లను ఏర్పాటు చేయడం జరిగింది.
5. వాహనాల యొక్క డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలి.
6. అతివేగం ప్రమాదకరం. కాబట్టి అందరూ నెమ్మదిగా డ్రైవింగ్ చేసుకుని సురక్షితంగా చేరాలి. 7. రాత్రిపూట అవసరమైతే తగినంత విశ్రాంతి తీసుకుని వాహనాలు నడపాలి. నిద్రమత్తులో వాహనాలు నడపరాదు.
8. మద్యం సేవించి వాహనాలు నడపరాదు.
9. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదు.
10. నిరంతరం వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించబడును.
11. వాహనదారులకు అత్యవసరమైన సమయంలో టోల్ ఫ్రీ 100 లేదా టోల్ ఫ్రీ 112 లేదా 9121101150 నెంబర్కు ఫోన్ ద్వారా తెలపాలని సిఐ చిరంజీవులు, ఎస్సై తిమ్మారెడ్డి తెలిపారు,

# సిసి రోడ్లు ప్రారంభోత్సవ

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి...



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు ఆమెకు గజమాలతో అపూర్వ ఘన స్వాగతం పలికారు మండలంలోని కొత్త పెద్దమ్మ గుడి దగ్గర పల్లె పండుగ 1,పల్లె పండుగ 2,కార్యక్రమంలో భాగంగా20 లక్షల రూపాయలతో అదే విధంగా ఎస్సీ కాలనీలో 25 లక్షల. ఓసి కాలనీ నందు 60 లక్షలు మొత్తం కోటి 105 లక్షల రూపాయలను, సిసి రోడ్ల కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వేద పండితుల ఆధ్వర్యంలో మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరము కొత్రపోలురు గ్రామంలోని సిసి రోడ్డు బిటి రోడ్డు సంబంధించిన దాదాపు 80 లక్షల రూపాయలతో నిర్మించిన కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత అభివృద్ధి బాటలో నడుస్తూ మరోవైపు ప్రజల సంక్షేమం కోరుతూ అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో తీసుకెళుతున్న మన నాయకుడు ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి సాధ్యమవుతుంది తప్ప. మేము అది చేస్తాం ఇది చేస్తాం అని గొప్పలు చెప్పుకున్న గత ఐదేళ్ల పరిపాలనలో ఎక్కడ గుప్పెడు మట్టి వేసి రోడ్లు రహదారులు గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించిన దాఖలు లేవు , ఇచ్చిన మాటను తప్పకుండా ప్రతి కార్యక్రమాన్ని నెరవేరుస్తూ ముందుకు సాగుతూ అన్ని విధాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మన ముఖ్య నాయకుడు చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి మాత్రమే సాధ్యమవుతుంది ,తప్పుడు ప్రచారంతో ఈ వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా మనం నిర్వహించిన డిఎస్సి పై బురద జిల్లా కార్యక్రమాన్ని చూపుతూ






ప్రజలను పక్కదారి పట్టిస్తూ అవహేళన చేస్తున్న వారికి తగిన బుద్ధి త్వరలోనే ప్రజలు చెబుతారు. మళ్లీ రేపు జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో మన సత్తా ఏమిటో గెలిపించి చూపించి ప్రతి ఒక్క గ్రామ నాయకుడు తెలుగుదేశం కృషి చేయాలని గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని అందరికీ ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి, రామచంద్ర రెడ్డి, బొల్లవరం సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, రమణారెడ్డి, ఫరుక్, జయప్రకాష్ రెడ్డి, జయన్న, వలి భాష, జనసేన మండల కన్వీనర్స్ చంద్రమోహన్, పుల్లారెడ్డి , టిడిపినాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## ఇక్కడ అధికారులు ప్రజలు సమస్యలు చెబితే,

- ☛అధికార పార్టీ నాయకులు చెప్తేనే పని జరుగుతుంది,,,
- ☛సామాన్యులు అర్జీ పెడితే అవి చెత్త కుప్పలోకి పడేస్తున్నారు
- ☛జాయింట్ కలెక్టర్ కి పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రం అందిస్తున్న ,,
- ☛బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దేశాయ్ గురురాజ్,,

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 28 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు



నియోజకవర్గంలో నందవరం మండలం లోని వివిద గ్రామ ప్రజలు సమస్యలు మరియు మండల అధికారుల బాధ్యతారాహిత్యం మీద జాయింట్ కలెక్టర్ కి ్రా+=ా లో పిర్యదు చేసిన బిజెపి జిల్లా అదికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్

ముగతి గ్రామము నుండి నాగాలదిన్నె గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు పడటంవలన ప్రతిరోజు ప్రమాదాలకు నిలయంగా మారింది.

ఈ విషయం మీద సంబందిత అదికారులకు ఎన్నిసార్లు పిర్యాదులు చేసినా కూడా ప్రయొజనం లేదని ఈ రొజు జిల్లా అదికారులు వచ్చినందుకు ఏదో ప్రజలకు మేలు చేస్తున్నట్లుగా అక్కడక్కడ గుంతలలో కంకరవేస్తే ప్రదాన రహదారి సమస్య శాశ్వత పరిష్కారం కాదని ప్రజాప్రతినిదులు జిల్లా అదికారులు పర్యటన చేసినపుడు మండల అదికారులు షో చెయ్యడం కాదని ఇలా తూ తూ మంత్రంగా గుంతలకు కంకరవేస్తే ఎలాసరిపోతుందని జాయంట్ కలెక్టరు కి తెలిపారు.

అలాగే ఎమ్మార్వో మండలంలో కొన్ని గ్రామాలలో రైతులకు పొలాలకు దారివదలకుండా ఉన్నవారి పక్షాన మాట్లాడుచూ వెనుకాల ఉన్న రైతులమీద రాజకియ కోణంలో చూస్తూ వారిమీద బైండోవరు కేసులు పెట్టడం రైతులను ఇబ్బందిపెట్టడం, తహశీల్దారు కార్యలయంలో ఒక పార్టికి సంబందించిన నాయకులను కూర్చోపెట్టి ఆర్ ఓ ఆర్ కేసులను విచారణచేయడం, ప్రజలకు, రైతులకు త్వరతగతిన సమస్యలను పరిష్కరించకుండా కార్యలయం చుట్టు తిప్పుకోవడం చూస్తుంటే ఎమ్మార్వో బాధ్యతారాహిత్యం అద్దం పడుతొంది. ఇలాంటి అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి శాఖాపరంగా విచారణ చేయించవలసిందిగా కోరారు.

నందవరం పోలీస్టేషన్ లో ఎస్సై తిమ్మారెడ్డి వలన సామాన్యప్రజలకు న్యాయం జరగడంలేదని, ఇసుక అక్రమదందాలు, సివిల్ పంచాయితీలు, బెల్టు షాపులకు, తమకు అనుకూలంగా అన్నటువంటి ఒక వర్గంవారికి మాత్రమే వారికి అనుకూలంగా న్యాయాలు చెయ్యడానికి నందవరం పోలిస్ స్టేషను ఒక అడ్డాగా మారిందని తిమ్మారెడ్డి మూలంగా ఎంతో మంది అమాయకులు నందవరం మండలంలో ఇబ్బందిపడడం ఈయన ఒకపక్షం వారి పరంగా కేసులు కట్టడం వలన ఎంతోమంది అమాయకులు కోర్టులచుట్టూ తిరుగుతూ మనసికంగా అర్థికంగా నష్టపోతున్నారని ఆలాగే కూటమి ప్రభుత్వ పార్టిలో ఉన్న బిజెపి మరియు టిడిపి లో ఉన్న రైతులమీద కూడా తప్పుడుకేసులు బనాయిస్తున్నారని, కాబట్టి ఇలాంటి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్న పోలిస్ అధికారిని అలాగే కొనసాగిస్తే రాబొయే ఎన్నికలలో కూటమి పార్టీలకు ముప్పుతప్పదని, ప్రజలకు కూడా పోలిస్ వ్యవస్థమీద వ్యతిరేకత పెరుగుతోందని కాబట్టి తక్షణమే తిమ్మ రెడ్డి మీద విచారణకు ఆదేశించాలని జాయింట్ కలెక్టర్ ని కోరారు.

నందవరం తహశీల్దార్ మీద మరియు పోలిస్ అదికారి తిమ్మరెడ్డి మీద తక్షణమే జాయంట్ కలెక్టరు చర్యలు తీసుకోకపోతే వీరిమీద ఆధారాలతో సహా గౌరవ లోకాయుక్తకు పిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు



## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక. గడివేముల







గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు శుక్రవారం నాడు మండల కేంద్రమైన గడివేముల మరియు కొత్రపోలూరు,సోమాపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా 1.95 కోట్ల లక్షలతో సీసీ రోడ్లు,డ్రైన్ మరియు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టిన పనులను ప్రారంభించారు. ముందుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని గజమాలతో టిడిపి నాయకులు మరియు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ కేవలం ఒక గడివేముల గ్రామంలోని కోటి ఐదు లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని త్వరలో ఎన్నికల్లో హామీలు ఇచ్చిన భాగంగా బైపాస్ అలగనూరు రిజర్వాయర్ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తామని ఆమె అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల్లో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండు కళ్ళలా చూసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడి ప్రజల కోసం కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. ఏ పనులు చేయలేక ప్రజల్లో మంచి పేరు వస్తుందని ఉద్దేశంతో వైసీపీ నాయకులు టిడిపి ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని ఆమె అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించి మండలంలోని అన్ని పంచాయతీ మండల పరిషత్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించేలా ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత,,

- ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో
- ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వినతుల స్వీకరణ,
- నందవరం మండల కేంద్రంలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆదోని ఆర్డీవో అరుణ దేవి,,



నందవరం పల్లె వెలుగు ఆగస్టు 28 నియోజకవర్గ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నాల్గవ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా నందవరం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి అరుణ దేవి, ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు రెవెన్యూ, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, గృహ వసతి, పింఛన్లు, ఇతర మౌలిక సదుపాయాలు మరియు స్థానిక ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి, సంబంధిత సమస్యల








అర్జీలను ఆయా శాఖలకు పంపించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి లేకుండా, అందిన వినతులపై బాధ్యతాయుతంగా స్పందించి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన్న, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, జిల్లా రిజిస్టర్ బజారి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారికి అంగరంగ వైభవంగా గాజుల అలంకరణ



సూళ్లూరుపేట, ఆగస్టు 28 పల్లె వెలుగు ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో శ్రావణ మాస మూడవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన గాజుల అలంకరణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. పరాభవ నామ సంవత్సర శ్రావణ మాసం శుక్రవారం నాడు ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాస శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారిని విభిన్న రంగుల గాజులతో విశేషంగా అలంకరించారు. ఈ దివ్య మనోహర అలంకారంలో దర్శనమిచ్చిన చెంగాళమ్మ పరమేశ్వరి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పూజా మహోత్సవంలో హైదరాబాద్ నివాసితులు గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు గుత్తా అమిత్ రెడ్డి దంపతులు ప్రధాన ఉభయదాతలుగా వ్యవహరించారు. ఉభయకర్తలు అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు వారికి వేద మంత్రోచ్చారణలతో స్వాగతం పలికి శేష వస్త్రాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

గాజుల అలంకరణ మహోత్సవం కావడంతో సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు విశేష అర్చనలు నిర్వహించారు. శ్రావణ మాసంలో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సకల శుభాలు కలుగుతాయని పండితులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు


# మహిళా ఖైదీలకు కంప్యూటర్ శిక్షణ : 11 మందికి సర్టిఫికెట్ల ప్రదానం



రాజమహేంద్రవరం, ఆగస్టు 28 పల్లె వెలుగు ఖైదీలలో నైపుణ్యాభివృద్ధి మరియు పునరావాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రాజమహేంద్రవరంలోని ప్రత్యేక మహిళా కారాగారంలో మహిళా ఖైదీలకు కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కారాగార పర్యవేక్షణాధికారిణి సి. హెచ్. వసంతకుమారి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అక్కుల మురళి సహకారంతో కళాశాలకు చెందిన మహిళా లెక్చరర్లు కళ్యాణి బిందు పావని శ్రీదేవి వేసవి కాలంలో ప్రత్యేక మహిళా కారాగారానికి వచ్చి ఖైదీలకు కంప్యూటర్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం ఎంఎస్ ఆఫీస్ పైథాన్ ఇంటర్నెట్ ఈ-మెయిల్ టైపింగ్ వంటి వివిధ అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 11 మంది మహిళా ఖైదీలకు శుక్రవారం ఉదయం ప్రత్యేక మహిళా కారాగారంలో నిర్వహించిన కార్యక్రమంలో పర్యవేక్షణాధికారిణి సి. హెచ్. వసంతకుమారి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ నైపుణ్యాలు ఖైదీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని విడుదల అనంతరం వారికి ఉపాధి అవకాశాలు లభించి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపేందుకు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా భారతి రాయ్ పి. పావని కె. సుభాషిణి బి. నాగమణి మరియు కారాగార సిబ్బంది పాల్గొన్నారు

# తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తెస్తాం

## ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి



రాజమహేంద్రవరం, ఆగస్టు 28 పల్లె వెలుగు తెలుగు భాష సంస్కృతి సాహిత్య పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి పూర్వ వైభవానికి తీసుకువస్తామని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం బొమ్మూరు ప్రాంగణంలో రుడా గ్రాంట్ కింద రూ.75 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఉన్నత ఆశయాలతో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయ సమస్యలను ఉపకులపతితో చర్చించామని అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయానికి గతంలో కేటాయించిన 45 ఎకరాలలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 30 ఎకరాల భూమిలో ప్రాంగణ అభివృద్ధి మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెడతామన్నారు. జీవీఎల్ నరసింహారావు గోరంట్ల బుచ్చయ్య చౌదరి బొడ్డు వెంకటరమణ చౌదరి సహకారంతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతోందని వివరించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మాతృభాష పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పరిపాలనతో పాటు విద్యాబోధనలో తెలుగును విస్తృతం చేయాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అసెంబ్లీలో ప్రస్తావించగా ప్రభుత్వం నుంచి సుమారు రూ. 20 కోట్ల నిధుల సమీకరణకు హామీ లభించిందని తెలిపారు. ఓఎన్జీసీ వంటి సంస్థల సీఎస్సార్ నిధులతో పాత భవనాల ఆధునీకరణ ఇతర పనులు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి మునిరత్నం నాయుడు పిక్కి నాగేంద్ర గోరంట్ల రవి రామ్ కిరణ్ మత్స్యేటి ప్రసాద్ వాసిరెడ్డి రాంబాబు పందురి అప్పారావు యానాపు యేసు తలారి మూర్తి కొయ్యన కుమారి ఆళ్ల ఆనందరావు సావాడ శ్రీనివాసరెడ్డి ఒంటెద్దు స్వామి గుర్రాల వెంకట్రావు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కు ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే దాట్ల

కాట్రేనికోన, ఆగస్ట28 పల్లె వెలుగు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక



సదుపాయాలకు కట్టుబడి ఉందని ప్రభుత్వవిప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపారు. దీనిలో భాగంగా చిరయానం నుండి నీలరేవు వరకురూ. 10 కోట్లతో నిర్మించబోయే రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే చిరయానంలో నిర్మించిన రూ. 40.41 లక్షలతో వేసిన పైపులైన్ 334 మంచినీటి ట్యాపులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గెద్దనపల్లి పంచాయతీ లోరూ. 95. 60 లక్షల వ్యయంతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, సీనియర్ నాయకుడు నడింపల్లి సుబ్బరాజు, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు , ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ,గెద్దనపల్లి మాజీ సర్పంచ్ దంతులూరి రామకృష్ణంరాజు, పిఏసిఎస్ అధ్యక్షులు వనచర్ల నాగేశ్వరరావు, పి ఎస్ ఎన్ రాజు, శీలం సూర్యనారాయణ,నల్లా వెంకటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రావణ మూడవ శుక్రవారం సందర్భంగా

# ఆలయానికి పోటెత్తిన భక్తులు





అనకాపల్లి, ఆగస్ట్28పల్లె వెలుగు :శ్రావణ మాసం మూడవ శుక్రవారాన్ని పురస్కరించుకుని అనకాపల్లి పట్టణం, గవరపాలెంలోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. పవిత్రమైన ఈ శుక్రవారం నాడు అమ్మవారికి విశేషంగా 'లక్ష కంచుకధారణ' (గాజులతో విశేష అలంకరణ) మహోత్సవాన్ని నిర్వహించారు. లక్ష గాజులతో దివ్య మంగళ స్వరూపంలో దర్శనమిచ్చిన నూకాంబిక అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమ పూజలు, విశేష అర్చనలు నిర్వహించి అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. ఈ అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల సేవాభావాన్ని ఆలయ పాలకవర్గం మరియు అధికారులు ప్రశంసించారు. ఈ వేడుకల్లో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు), ఆలయ సహాయ కమిషనర్ యాళ్ల శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి, కుమారి నాగేష్ తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# భార్యపై అనుమానంతో హత్య చేసిన భర్త అరెస్ట్




సూళ్లూరుపేట, ఆగస్టు 28 పల్లె వెలుగు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు అంబేద్కర్ నగర్ లో భార్యను అనుమానంతో కిరాతకంగా హతమార్చిన భర్తను సూళ్లూరుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోటపోలూరు గ్రామానికి చెందిన పనబాక శ్రీనివాసులు పనబాక సంధ్య దంపతులకు దాదాపు 14 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి తిరుమల (12) చంద్రిక (10) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్నేళ్లుగా మద్యం వ్యసనానికి బానిసైన పనబాక శ్రీనివాసులు భార్య పనబాక సంధ్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో భార్యతో నిత్యం గొడవలు పడుతూ శారీరకంగా మానసికంగా వేధింపులకు గురిచేసేవాడు. అనుమానం పెనుభూతంగా మారడంతో ఆగ్రహించిన నిందితుడు పనబాక శ్రీనివాసులు తన భార్య పనబాక సంధ్యను అత్యంత దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న వెంటనే సూళ్లూరుపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యకు సంబంధించి నిందితుడు పనబాక శ్రీనివాసులను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు

# కోటసత్తెమ్మ నిత్యాన్నదానానికి విరాళం అందజేత




నిడదవోలు, ఆగస్టు 28 పల్లె వెలుగు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న కోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విరాళం అందింది. వేలివెన్ను గ్రామానికి చెందిన పుట్రా దుర్గ ప్రశాంత్ మరియు ఇందిరాదేవి దంపతుల కుమార్తె రుత్విక శ్రీ చరణ్య నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.10116 నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన రుత్విక శ్రీ చరణ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విరాళం మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ పి. శ్రీనివాసరావుకు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తుల ఆకలి తీర్చేందుకు ప్రతిరోజూ నిరంతరాయంగా చేపడుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి దాతలు అందిస్తున్న ఆర్థిక సహకారం ఎంతో అభినందనీయమని ఆలయ అధికారులు కొనియాడారు. భక్తుల సహకారంతోనే నిత్యాన్నదాన పథకం దిగ్విజయంగా సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వి. హరి సూర్య ప్రకాష్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవి శంకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. విరాళం అందించిన దాత కుటుంబ సభ్యులకు అమ్మవారి కృపాకటాక్షాలు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అధికారులు ఆకాంక్షించారు

# యాప్‌ల భారం తగ్గించి టీచర్లకు స్వేచ్ఛనివ్వాలి ! ఏపీటీఎఫ్



అనకాపల్లి, ఆగస్ట్28పల్లె వెలుగు పాఠశాలల్లో ఉపాధ్యాయులను యాప్‌ల సమాచారం నమోదుకే పరిమితం చేయకుండా, తరగతి గదిలో బోధనకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వెంకటపతిరాజు డిమాండ్ చేశారు. స్థానిక నరసింగరావు పేటలోని ఏపీటీఎఫ్ కొలపర్తి అప్పారావు భవనంలో, మండల శాఖ అధ్యక్షులు కొణతల గణేష్ అధ్యక్షతన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ప్రముఖులు దివంగత గుళ్లిపల్లి సింహాద్రప్పుడు 8వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా "నేటి విద్యారంగ సమస్యలు – బోధనలో ఎదురవుతున్న ఇబ్బందులు" అనే అంశంపై విద్యాసదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటపతిరాజు మాట్లాడుతూ.. నేడు ఉపాధ్యాయులు పాఠశాలల్లో బందీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రకాల యాప్‌లలో వివరాలు నమోదు చేయడానికే సమయం సరిపోతోందని, దీనివల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించే అవకాశం కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బోధనా స్వేచ్ఛ లభించినప్పుడే విద్యార్థులలో మేధోవికాసం పెరిగి, దేశాభివృద్ధికి తోడ్పడే భావి పౌరులుగా ఎదుగుతారని స్పష్టం చేశారు. విద్యావ్యవస్థను కేవలం తక్షణ ఫలితాలు (ఇన్‌స్టంట్ రిజల్ట్స్) ఆశించే వ్యవస్థగా చూడకూడదని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాల్యూయర్ల ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా



విశాఖపట్నం, ఆగస్టు 28 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్టర్డ్ వాల్యూయర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు చొరవ చూపారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాలకు చెందిన రిజిస్టర్డ్ వాల్యూయర్ల ప్రతినిధులు శుక్రవారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు గారిని కలిసి తమ సమస్యలను వివరించారు. 34 ఏ బి కింద ఎంపానెల్‌మెంట్, వెరిఫికేషన్, ఆమోద ప్రక్రియ కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ప్రయాణ వ్యయం, ఆర్థిక భారం పెరుగుతోందని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తం గా రిజిస్టర్డ్ వాల్యూయర్లు భూములు, భవనాలు, ప్లాంట్ అండ్ మెషినరీ, సెక్యూరిటీస్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్‌కు సంబంధించిన ఆస్తుల విలువ నిర్ధారణ వంటి కీలక సేవలను అందిస్తున్నారని ప్రతినిధులు పల్లాకు వివరించారు. రాష్ట్రంలో సుమారు 800 మంది రిజిస్టర్డ్ వాల్యూయర్లు సేవలందిస్తున్న నేపథ్యంలో, వారి ఇబ్బందులను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ స్థాయిలో తగిన చర్యలు తీసుకునేలా చేస్తానని పల్లా శ్రీనివాసరావు గారు హామీ ఇచ్చారు. 34 ఏబి కింద ఎంపానెల్‌మెంట్, వెరిఫికేషన్, ఆమోద ప్రక్రియను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా విశాఖపట్నం, విజయవాడ లేదా తిరుపతిలో ఏదో ఒకచోట నిర్వహించే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించి, నిబంధనలకు అనుగుణంగా సాధ్యమైన పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. వాల్యూయర్ల సమయం, ప్రయాణ భారం, వ్యయాన్ని తగ్గించేలా ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా చూస్తానని పల్లా శ్రీనివాసరావు గారు స్పష్టం చేశారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com